# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 07 డిసెంబరు , 2024 | పేజీలు :05


## కరీంనగర్ డెయిరీ మిల్క్ కేకులో ఫంగస్






**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని కరీంనగర్ రోడ్డులో ఉన్న కరీంనగర్ మిల్క్ డెయిరీలోని మిల్క్ కేకులో ఫంగస్ రావడంతో కంగు తిన్నా వినియోగదారుడు. జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన షఖీల్ అను అతను ఈ నెల 3 న కరీంనగర్ మిల్క్ డెయిరీలో మిల్క్ కేకు కొనుగొలు చేసి ఇంటికి వెళ్లి చుడగా ఫంగస్ ఉన్నట్టు గుర్తించి డెయిరీ నిర్వాహకులకు ప్రశ్నించగా కరీంనగర్ డైరీ నిర్వాహకులు, సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో షఖీల్ జగిత్యాల ఫుడ్ ఇన్స్ స్పెక్టర్ అనూష ఫిర్యాదు చేయగా శుక్రవారం రోజున జగిత్యాల ఫుడ్ ఇన్స్ స్పెక్టర్ దాడులు నిర్వహించారు. కరీంనగర్ డైరీలోని (ఫుడ్ ఐటమ్స్) పాల పదార్థాలను పరిశీలించగా గడువు తేదీ ఉండగానే మిల్క్ కేకులో ఫంగస్ రావడం జరిగిందని కరీంనగర్ డైరీ వారికి మిల్క్ కేక్ లో ఫంగస్ ఎందుకు వచ్చిందో రీ కాల్ చేసి వివరణ ఇవ్వాలని నోటీసు జారీ చేయడం జరిగిందని జగిత్యాల ఫుడ్ ఇన్స్పెక్టర్ తెలిపారు. కరీంనగర్ డైరీ వారు 7 రోజులలో వివరణ ఇవ్వకుంటే ఫెనల్ట్ కేసు నమోదు చేయడం జరుగుతుందని జగిత్యాల ఫుడ్ ఇన్స్ స్పెక్టర్ అనూష తెలిపారు. ఈ సంఘటన జరగడంతో జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రజలు పలు రకాల ఆహారపదార్థాలు తినాలంటే భయాందోళనకు గురవుతున్నారు పలువురు భావిస్తున్నారు.

### అల్ఫోర్స్‌లో ఘనంగా
# శ్రీ శత చండీయాగం





**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్‌లోని కొత్తపల్లిలోగల అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో శోభాయమానంగా ఏర్పాటు చేసిన చేసిన శ్రీ శతచండీ మహాయాగాన్ని శుక్రవారం అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.వి.నరేందర్‌రెడ్డి దంపతులు ప్రారంభించారు. ఈ సంధర్భంగా నరేందర్‌రెడ్డి రుత్వికులతో కలిసి మాట్లాడారు. చండీమాతను పూజించడం వల్ల సకల శుభాలతో పాటు ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయన్నారు. పురాణాలలో అమ్మవారి విశిష్టతను చాలా గొప్పగా వర్ణించడమే కాకుండా అమ్మవారిని కొలిచిన వారికి జరిగే పలు లాభాలకు స్పష్టంగా వివరణాత్మకంగా తెలియపరచడం వల్ల నేడు చాలా మంది అమ్మవారిని పూజించడమే కాకుండా అమ్మవారి కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయడంలో నిమగ్నమయ్యారని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు. ఎటువంటి కష్టాన్నైనా చాలా సులభంగా ఎదుర్కొనేటువంటి శక్తి అమ్మవారికి ఉంటుందని, దానికి కావాల్సినటువంటి ధ్యానం, పూజా కైంకరియాలని వారు గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ శక్తి కొలదిగా పూజను నిర్వహించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని చెప్పారు. దేశ విదేశాల్లో సైతం చండీమాత పూజ కార్యక్రమాలను చాలా అధిక సంఖ్యలో నిర్వహించడం శ్రేయస్కరమైనదని, సమాజానికి ఎంతో బలాన్ని చేకూరుస్తాయని చెప్పారు. జగన్మాతగా పేరొందిన చండీమాతను ఆరాధించడం పూర్వజన్మ సుకృతం అని అభివర్ణిస్తూ ప్రతి ఒక్కరూ చండీమాత పూజా కార్యక్రమాలను చాలా విశేషంగా నిర్వహించి అమ్మవారి ఆశీస్సులతో విజయం సాధించాలని చెప్పారు. రెట్టింపైన భక్తి పారవశ్యంతో ఈ యేడాది ఈ క్రతువును చాలా వైభవోపేతంగా వేద గోష మద్య అట్టహాసంగా గురువందనంతో ప్రారంభించి, కలశ స్థాపన చేసి గోమాత పూజా కార్యక్రమాన్ని నిర్వహించి చండీ పారాయణం చేసి ఆ చండీమాత కరుణాకటాక్షములందరికీ సిద్ధించే విధంగా వేడుకలు చాలా గొప్పగా శోభాయమానంగా ప్రారంభించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమం బ్రహ్మ వేదశ్రీ డా.గర్రెపెల్లి మహేశ్వర శర్మ మార్గదర్శకమున వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన రిత్వికుల సమక్షంలో లోక కళ్యానార్థమై సర్వజన శ్రేయస్సుకై ముహూర్తర కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. శనివారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని సాయంకాలం నిర్వహించబడునని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాలలో ప్గాని అమ్మవారి కృపా కటాక్షములు పొంది విజయ ప్రాప్తికై సుభిక్షంగా ఉండాలని కోరారు. ఉద్యోగులందరూ పదోన్నతులు పొందాలని, నిరుద్యోగులు ఉద్యాగాలు సాధించానలి వారు అమ్మవారిని ప్రార్థించారు. జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి పూజా కార్యక్రమాలు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ఆటోల బంద్‌పై వాల్‌పోస్టర్ ఆవిష్కరణ
### టి.యు.సి.ఐ రాష్ట్ర కార్యదర్శి కే.రాజన్న



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** ఆటో డ్రైవర్ల నాణ్యమైన సమస్యల పరిష్కారానికై డిసెంబర్ 7న ఒక్కరోజు ఆటోల జాయింట్ యాక్షణ్ కమిటీ జేఏసీ ఇచ్చిన బంద్ పిలుపు జయప్రదం చేయాలని నిర్మల్ మినీ ట్యాంక్ బండ్ ఆటోఅడ్డాపై వాల్ పోస్టర్లు ఆటో డ్రైవర్లు విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా టి.యు.సి.ఐ రాష్ట్ర కార్యదర్శి కె.రాజన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీల అమలుకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్త బంధు విజయవంతం చేయాలని ఆటోడ్రైవర్లకు పిలుపునిచ్చారు.గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లను పట్టించు కోకపోవడం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.అధికారంలోకి రాగానే సంవత్సరానికి 12000 ఇస్తామని ప్రకటించడం జరిగిందని అదే విధంగా ఆటో మోటారు రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పడం ఇప్పటివరకు ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయకపోగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మా లక్ష్మి పథకం ద్వారా మహిళల సౌకర్యం కల్పించడం ద్వారా రాష్ట్రంలో ఉన్న ఆటో డ్రైవర్ల అందరికీ జీవనోపాధిపై పెద్ద దెబ్బ తగిలిం దని,నష్టపోయారని డ్రైవర్లను ఆదుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి,రవాణా శాఖ మంత్రి,పలు సందర్భంలో ఆదుకుంటామని చెప్పడం జరిగిందని,అయినా గత 12 నెలలు గడుస్తున్న ఆదుకున్న దాఖలాలు లేవని వారు అన్నారు.యాక్సిడెంట్ భీమను 10 లక్షలకు పెంచాలని సాధారణ మరణాలను వర్తింపచేయాలని 50 సంవత్సరాలు నిండిన ఆటో డ్రైవర్లకు వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని ఆటోలను పర్మినెంట్ నిబంధనలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2019 మోటార్ వాహనాల చట్టని రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోగంగన్న,కాజాసైదుద్దీన్,అజీమ్, మల్లేష్, భోజన్న,రవి,శేఖర్,నాగరాజ్,సయ్యద్ ఖాదర్,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు కబ్జాపై స్పందించని అధికారులు ?
### రోడ్డుకు అడ్డంగా గేటు ఏర్పాటు







**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** ఓ రోడ్డును కబ్జా చేసి స్వంత స్థలంలో కలుపుకున్న సంఘటన జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం నగరంలో రోడ్లు, రభుత్వ భూములు, పార్కు కోసం వదిలిన స్థలాలు, భూములు యథేచ్ఛగా కబ్జాకు గురవుతున్నాయి. అటువైపు ప్రజలు పెద్దగా తిరగని స్థలాలను ఎంచుకుంటున్నారు. జిల్లా కేంద్రంలోని ప్రగతినగర్ మున్నూరుకాపు సంఘంలో పూలాంగ్ వాగుకు అవతలి వైపు సాయినగర్ కాలనీలో రోడ్డు ఆక్రమణకు గురవుతుంది. జనసంచారం లేని రోడ్డుకు అడ్డంగా గేటు ఏర్పాటు చేయటంతో పాటు ఆ ప్రాంతంలో ఆక్రమణ యథేచ్ఛగా సాగుతోంది. ప్రగతినగర్ మున్నూరుకాపు సంఘం నుంచి యెండల టవర్ వైపు వెళ్లే రోడ్డులో ఈ ఆక్రమణ జరుగుతుంది. పక్కనే ఓ కార్ల గ్యారేజీ, ద్విచక్ర వాహనాల గోదాం ఉన్న, పూలాంగ్ వాగును కబ్జా చేసి నిర్మాణాలు చేసినట్లు కనిపిస్తోంది. ఈ స్థలం ప్రభుత్వానికి సంబంధించినదా ? ప్రైవేట్‌కు చెందినదా ? అనేది మాత్రం మున్సిపల్ కార్పోరేషన్ అధికారులకే తేల్చాల్సి ఉంది. పూలాంగ్ వాగులోనే అడ్డంగా కాంక్రీట్ గోడలు కట్టి ఆక్రమించుకుంటుంటే అడ్డుకోవాల్సిన అధికారులు చూసిచూడనట్లు వదిలిపెట్టదు ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఒకపక్క నగరం నడిబొడ్డున ఉన్న పూలాంగ్ వాగు కబాజకు గురవుతుంటే ? అధికారులు మాత్రం కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవటం లేదనే ఆరోపణలున్న సంబంధిత అధికారులు మాత్రం వారిపై చర్యలు తీసుకోవటం లేదు. ఈ కబ్జా విషయంలో ఎవరెవరి పాత్ర ఉందో తేలాల్సి ఉంది. స్థానిక కార్పోరేటర్, టౌన్ ఫ్లానింగ్‌సిబ్బందికి తెలియకుండా ఇదంతా జరుగుతుందంటే నమ్మశక్యంగా లేదని నిజామాబాద్‌లో 'హైడ్రా' లాంటి చర్యలు ప్రారంభిస్తే గానీ పూలాంగ్ వాగు మిగిలే పరిస్థితి లేదని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు కబ్జాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుంటారా లేదా అన్నది మాత్రం వేచి చూడాల్సిందే.

# ఆరోగ్యాధికారిగా సారియా...



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండలంలోని ప్రాథమిక ఆరోగ్యాధికారిగా శుక్రవారం భాధ్యతలు చేపట్టారు.గత రెండురోజుల కిందటే ఎల్లారెడ్డిపేట మండల వైద్యాధికారిణిగా సయ్యద్ సారియా రెండు క్రితం చార్జ్ తీసుకున్నానని మీడియాతో మాట్లాడారు.ఇప్పటి వరకు డాక్టర్ స్రవంతి ఇంచార్జీగా వ్యవహరించారని ఇప్పటి నుండి నూతనంగా సదా మండలంలోని ప్రజలకు నిరంతర సేవలు రోగులకు అందిస్తామని వైద్యాధికారిని డాక్టర్ సయ్యద్ సారియా భాద్యతలు తీసుకున్నారు.మండల ప్రజలకు అందుబాటులో ఉండి నిరంతర సేవలు కొనసాగిస్తామని ప్రజాపక్షం దినపత్రిక తో చెప్పారు.

# వరినాట్లు ప్రారంభించిన రైతన్నలు



**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఖరీఫ్ వరి పంట నూర్పిడి ముగియగానే రైతులు రబీ పంటలు వేసేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో గత నెల రోజుల క్రితం నుంచే వరి నారు సిద్ధం చేసుకున్నారు. ఎడపల్లి మండలంలో రబీ పంటలు వేసేందుకు రైతులు సన్నద్ధం అవుతున్నారు. బోరు బావుల వద్ద రైతులు వరి నారు మళ్లను సిద్ధంగా ఉంచుకొని రైతులు విత్తనాలు వేశారు. నారు పెరిగి పెద్దదవుతున్న తరుణంలో బోరు బావుల వద్ద సిద్ధం చేసుకున్న పంట పొలాల్లో వరినాట్లు వేయడం ప్రారంభించారు.యూపీ, బీహార్ నుంచి వచ్చిన సుమారు వంద మంది కూలీలు ఎడపల్లి మండలంలోని అంబం, బాపునగర్ తదితర గ్రామ శివారులో నాట్లు వేయడం ప్రారంభించారు. వరినాట్లకు ఎకరాకు రూ. నాలుగు వేల చొప్పున కూలి చెల్లిస్తున్నట్లు రైతులు చెబుతున్నారు.

# యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మంచి పేరు సంపాదించాలి

## మహేష్‌కుమార్‌గౌడ్

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా మంచి పేరు సంపాదించాలని టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలు గురువారం వెల్లడించగా జిల్లా అధ్యక్షునిగా విపుల్‌గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా గెలుపొందిన విపుల్‌గౌడ్‌ను మహేష్‌కుమార్‌గౌడ్ శాలువ, బోకెతో సన్మానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షునిగా కష్టపడి పని చేసి యువతకు ఆదర్శంగా నిలువాలన్నారు. ఎల్లవేళలా తన సపోర్టు ఉంటుందని, యువతకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. తాను కూడా విద్యార్థి దశలో విద్యార్థి నాయకునిగా పని చేశారని, కష్టపడ్డ వారికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు

# వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులకు ఎంతో దోహదం

## వ్యవసాయ సలహాదారు పోచారం



**ప్రజాపక్షం /బాన్సువాడ:** విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతోదోహదపడతాయని రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం బాన్సువాడ పట్టణంలోని జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన ప్రయోగాలను ఆయన ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండి లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటికి అనుగుణంగా అడుగులు వేయాలన్నారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం స్ఫూర్తిగా విద్యాబుద్దులు నేర్చుకోవడంతోపాటు వైజ్ఞానిక ప్రదర్శనలో తమ నైపున్యాన్ని కనబరచాలన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ జంగం గంగాధర్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖాలేక్, జిల్లా విద్యాశాఖాధికారి రాజు, సిద్దిరాం రెడ్డి, ఎంఈవోలు ఉపాధ్యాయ సం ఘాల నాయకులు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నా రు.

# సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** సుప్రభాత వెంచర్ వన్ టౌన్షిప్ కమ్యూనిటీ హాల్ కొర్రెముల నందు ఈరోజు జరిగిన సమావేశం లో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ నేటి కాలమాన పరిస్థితిలో అతి తక్కువ పెన్షన్ తో బ్రతకడం కష్టంగా ఉండటంతో" రిటైర్ ఉద్యోగుల్లకు ఆరోగ్యమే మహా భాగ్యంగా భావించి రెనోవా సెంచరీహాస్పిటల్ వారి సౌజన్యంతో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్(టాస్కా) వారి ఆధ్వర్యంలో ఈ నెల అనగా డిసెంబర్ 13,14 వ తేదీ లలో ఘట్ కేసర్ మండలం కొర్రెముల లోని సుప్రభా త్ వెంచర్ వన్ టౌన్ షిప్ కమ్యూనిటీ హాల్ సిద్దార్థ ఇంజినీరింగ్ కాలేజ్ వద్ద సింగరేణి విశ్రాంత ఉద్యోగుల కు,వారి జీవిత భాగస్వాములకు మరియు ఇతర రంగాల వయోధికులకు ఉచితంగా గుండె,ఎముకలు, మూత్ర పిండాలు, మహిళలకు గర్భకోశ , క్యాన్సర్ పరీక్షలు నిర్వహించి ప్రముఖ వైద్యులు సలహాలు ఇస్తారని, కావున ఈ అవకాశం సద్వినియోగించుకోవాలని తెలిపారు.అలాగే ఈ సమావేశంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియన్ సుప్రభాత్ టౌన్ షిప్ యూనిట్ అధ్యక్షులు బంగారి రాజయ్య గారు ఈ నెల 11న రవీంద్ర భారతిలో జరుగుతున్న సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో అధిక సంఖ్యలో వయోధికులు పాల్గొని సమావేశం ను విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణుమాధవ్,ఉపాధ్యక్షులు బంగారి రాజయ్య, కంచె బీరయ్య, రాజనర్సు,కొట్టే మల్లయ్య, ఏ.ప్రభాకర్, రఫిక్, సర్జిత్ సింగ్, చుక్కల నర్సయ్య,అరుల్ కుమార్, బాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ యూత్ విభాగంలో రాళ్లబండిదే విజయం

## అత్యధికంగా 9 వేలు పైచిలుకు ఓట్లతో గెలుపు

## ప్రధాన కార్యదర్శిగా త్వరలోనే బాధ్యత

## అభినందనలు తెలిపిన డిసిసి అధ్యక్షురాలు సురేఖ, ఎంఎల్ఎ పిఎస్ఆర్



**ప్రజాపక్షం/మంచిర్యాల ప్రతినిధి :** ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో మంచిర్యాల జిల్లా నుండి రాళ్ల బండి విజయ్ కుమార్ విజయ దుందుభి మోగించారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా పోటీ చేసిన ఆయన అత్యధికంగా 9 వేల 355 పైచిలుకు ఓట్ల భారీ మెజారిటీ సాధించారు. ఈ సందర్భంగా మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ సాగర్ రావు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అదేవిధంగా పార్టీ కార్యకర్తలు, ఆయన అనుచరులు హర్షం వ్యక్తం చేశారు. కొన్ని సంవత్సరాలుగా విజయ్ కుమార్ చేసిన సేవా కార్యక్రమాలే ఈ పదవి రావడానికి దోహదం చేశాయని చెప్పవచ్చు.

**సేవాకార్యక్రమాలే...!** కరోనా సమయంలో చాలా నిరుపేద కుటుంబాలకు ఆయన నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. అదేవిధంగా మున్సిపల్ కార్మికులకు మాస్కులు, శానిటైజర్లు, హ్యాండ్ గ్లౌజ్‌లు అందజేశారు. వీటితో పాటు బ్లడ్ డొ నేషన్ క్యాంప్‌లు నిర్వహించారు. నిరుపేద కు టుంబాల ఆడ పిల్లల పెళ్లికి పుస్తె, మెట్టెలు అందించానని వి వరించారు. అంతేకాకుండా చలికాలం దుప్పట్ల పంపిణీ, ట్రైబల్ ఏరియాల్లో పేద విద్యార్థులకు నోట్ బుక్స్, స్కూల్ బ్యా గులు అందజేశానన్నారు. అనాథ పిల్లలకు, రోడ్లపై బిచ్చగాళ్లకు అన్నదాన కార్యక్రమం నిర్వహించానని విజయ్ కు మార్ తెలిపారు. కాగా రేవంతన్న యువ సావధాన్ అనే కా ర్యక్రమం పేరిట యువకులను ఒక సేవ మార్గంలో నడిపించుటకు చాలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని చెప్పారు.

# బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి




**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** బాల్య వివాహాలు జరగకుండా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని బాలల సంరక్షణ అధికారి బూర్ల మహేష్ సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రానున్న రోజుల్లో జిల్లాలో ఎక్కడ కూడా బాల్యవివాహాలు జరగకుండా సిబ్బంది పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తద్వారా 'బాల్ వివాహ్ ముక్త్ భారత్' లక్ష్యాన్ని సాధించాలని సిబ్బందికి సూచించారు. అవగాహన కార్యక్రమాల్లో గ్రామస్థాయిలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులందరినీ భాగస్వాములు చేయాలని, కుల పెద్దలు, గ్రామస్తులు, పురోహితులు, పూజారులు, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, తప్పకుండా భాగస్వాములను చేసి విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించి బాల్య వివాహాలు చేయడం చట్టరీత్య నేరమని, వివాహ కార్యక్రమంలో భాగస్వాములైన వారిపైన కూడా చట్ట ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలియజేయాలన్నారు. సిబ్బంది అంకితభావంతో పని చేసి జిల్లాను బాల్య వివాహాలు లేనటువంటి జిల్లాగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శ్రావణ్ కుమార్, శ్రీనివాస్, చంద్రశేఖర్, జమున, దొంగ్రీ ప్రవీణ్ కుమార్,పాల్గొన్నారు.

# నేటి నుండి గ్రామస్థాయి క్రీడా పోటీలు

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** రాష్ట్ర ప్రభుత్వం క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు సిఎం కప్ 2024 క్రీడా పోటీలలో భాగంగా జిల్లాలో నేటి నుండి గ్రామస్థాయిలో అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, యోగ క్రీడా పోటీలు నిర్వహిస్తున్న జిల్లా యువజన క్రీడల అధికారి ముత్తెన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు www.c mcu p2024.telangana.gov.in వెబ్ పోర్టల్‌లో తమ పేరు నమోదు చేసుకోవాలన్నారు.

# హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు



**ప్రజాపక్షం/ రామగిరి:** రామగిరి మండలం రాజపూర్ గ్రామానికి చెందిన డాక్టర్ పుల్లెల కీర్తన రాజేంద్రప్రసాద్ కియా హాస్పిటల్ పేరుతో కరీంనగర్ లో మెయిన్ రోడ్డు సమీపంలో శుక్రవారం నూతన హాస్పిటల్ ఏర్పాటు చేయగా హాస్పిటల్ ప్రారంభోత్సవంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ , మాజీ జెడ్పిటిసి మైదం భారతి వరప్రసాద్ ప్రారంభోత్సవం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధునాతన సౌకర్యాలతో పేద ప్రజలకు అందుబాటులోకి వైద్య సేవలను తీసుకువచ్చిన యాజమాన్యాన్ని అభినందించి కార్పొరేట్ సౌకర్యాలతో ఏర్పాటుచేసిన ఈ హాస్పిటల్ లో పేద ప్రజలకు కూడా వైద్యంలో కొంత రాయితీని ఇచ్చి పేద ప్రజలకు కూడా అండగా నిలిచి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ పుల్లెల కీర్తన రాజేంద్రప్రసాద్ లకు బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు పుల్లెల కొమరయ్య,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాల్వ శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అడ్డూరి ప్రవీణ్,పుల్లెల సతీష్,గొర్రె కృష్ణ,గిరవేన ప్రవీణ్ యాదవ్, సలీం పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగు లాభదాయకం..



**ప్రజాపక్షం/తలమడుగు:** ఆదిలాబాద్ జిల్లాలో ప్రస్తుతం సుమారు 2300 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లో ఉంది.ఇటీవల టన్ను గెలల ధర 20,413 కి పెరిగింది.ఒకే సంవత్సరం లో సుమారు 7 వేల రూపాయలు పెరిగింది.పెరిగిన ధరల వలన సుమారు ఎకరనికి లక్ష రూపాయల ఆదాయం రైతుకు సమకూరుతుంది.జిల్లాలోని నేలలు,వాతావరణం ఆయిల్ పామ్ సాగుకు అత్యంత అనుకూలం.ఒక సారి పంట వేస్తే 4వ సంవత్సరం నుంచి మొదలుకొని 30 సంవత్సరాల వరకూ వస్తుంది.ఆయిల్ పామ్ సాగు కు కావలసిన మొక్కలు 90 శాతం రాయితీ పై,నీటీ వసతి కొరకు డ్రిప్ పరికరాలు ఎస్సీ,ఎస్టీ లకు 100 శాతం,బీసీ ఇతర కులాలకు 90 శాతం రాయితీ పై ప్రభుత్వం నుంచి అందించబడతాయి.అంతే కాక ఎకరానికి పెట్టుబడి,అంతర పంటల సాగుకోరకు ఎకరాకు 4200 రూపాయలు ప్రభుత్వం సహాయం అందిస్తుంది.కాపున జిల్లా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోగలరు.

# భద్రత పక్షోత్సవాల సమీక్ష సమావేశం

**ప్రజాపక్షం/మందమర్రి:** మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి. దేవేందర్ అధ్యక్షతన జిఎం కార్యాలయంలో సేఫ్టీ రివ్యూ మీటింగ్ శుక్రవారం నిర్వహించడం జరిగింది. డిసెంబర్ 9వ తేదీ నుండి 19 వరకు నిర్వహించబోయే భద్రత పక్షోత్సవాలు గురించి చేపట్టబోయే కార్యక్రమాల గురించి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా పక్షోత్సవాలను ఘనంగా నిర్వహించాలని, కార్మికులు రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించే విధంగా ప్రతి అధికారి, ఉద్యోగి చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో ఏరియా ప్రాజెక్ట్ ఆఫీసర్లు, ఏజెంట్లు, గని మేనేజర్లు, సేఫ్టీ ఆఫీసర్లు, ఎలక్ట్రికల్ సేఫ్టీ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** ఆసిఫాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ నెల 9వ తేదీ నుంచి సదరం శిబిరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావు శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు. 9న మూగ/చెవిటి, 10న కంటి చూపు, 23న మానసిక వైకల్యం, 24న ఎముకలకు సంబంధించి శిబిరాలు ఉంటాయన్నారు. అభ్యర్థులు మొదట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పరీక్షలు చేసు కోవాలని, అనంతరం మీ సేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకుని పత్రాలతో శిబిరాలకు హాజరుకావాలని కోరారు.

# రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ

* బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య



**ప్రజాపక్షం/ చందుర్తి :** రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన అప్రకటిత ఎమర్జెన్సీ తలపిస్తోందని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య అన్నారు.మండల బిఆర్ఎస్ నాయకులను శుక్రవారం పోలీసులు అదుపులోకి తీసుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు.రాష్ట్రంలో అప్రజాస్వామిక విధానాలకు పాల్పడుతూనే ప్రజాపాలన విజయోత్సవ వేడుకలు జరపడం విడ్డూరంగా ఉందన్నారు.అరెస్ట్ వారిని మధ్యాహ్నం సొంత పూచికత్తుపై వదిలిపెట్టారు.ఫ్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మాజీ ఎంపిటిసీ పెగ్గెర్ల రమేష్, కో ఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్ అరెస్ట్ అయిన వారిలో ఉన్నా

# పేద బాలిక వైద్యం కోసం ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం / ఆర్మూర్ ;**మునిసిపల్ పట్టణ కేంద్రంలోగల జిరాయత్ నగర్ కాలనికి చెందిన బాలిక అన్విన ముస్కాన్ (15) గత కొన్ని నెలలుగా ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్, కిడ్నీ ఇన్ఫెక్షన్, బ్యాక్ బోన్ ఇన్ఫెక్షన్ అనారోగ్యంతో బాధపడుతుందని సైన్ అబ్రాడ్ సిఈఓ సైఫ్ ద్వారా తెలుసుకున్న ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ సిఏ రాజశేఖర్ చలించిపోయి మానవతా దృక్పథంతో వైద్య ఖర్చుల నిమిత్తం తనకు తోచిన సహాయాన్ని రూ. 10 వేలు అందజేసి బాసటగా నిలిచి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు రాజశేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సడక్ ప్రమోద్, ఇస్తాకుద్దీన్, సైఫ్ సిద్దార్థ, మైనార్టీ యువకులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ యాత్ వైస్ ప్రెసిడెంట్ ఇలియాజుద్దీన్

**ప్రజాపక్షం/ చెన్నూర్ :**చెన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ వైస్ ప్రెసిడెంట్‌గా మహ్మద్ ఇలియాజుద్దీన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పట్టణ యువత ఆయనను సన్మానిస్తూ టపాసులు పేల్చి మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఇలియాజుద్దీన్ మాట్లాడుతూ నేటి రాజకీయాల్లో యువకులు ముందంజలో ఉండాలని, కాంగ్రెస్ పార్టీలో శ్రమించిన వారికి తప్పక సముచిత స్థానం కలుగుతుందని తెలిపారు. తన ఎన్నికకు ఓటు వేసిన యువతకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి, యువకులకు అన్ని విధాలుగా సహకరిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు,యువకులుపాల్గొన్నారు.

# విజయవంతంగా సాగుతున్న ప్రజా పాలన కళాయాత్ర

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** పెద్దపల్లి జిల్లాలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే ప్రజా పాలన కళా యాత్ర విజయవంతంగా సాగుతుంది. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు నవంబర్ 19 నుంచి డిసెంబర్ 7 వరకు ప్రతి రోజు 3 గ్రామాలలో పర్యటిస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి, రైతు భరోసా, రైతు రుణమాఫీ యువతకు ఉపాధి అవకాశాలు, స్కిల్ యూనివర్సిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు, ఇందిరా మహిళా శక్తి , 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, 500 రూపాయల బోనస్ వంటి వివిధ ప్రభుత్వ కార్యక్రమాలను వివరిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జిల్లాలోని ప్రతి మండల కేంద్రం మేజర్ గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ లను కవర్ చేసేలా జిల్లాలో ఉన్న 20 తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులను రెండు బృందాలుగా విభజించి ప్రతి బృందం రోజుకు మూడు ప్రాంతాల్లో కళా ప్రదర్శనలు చేసేలా కార్యాచరణ రూపొందించడం జరిగింది.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నవంబర్ 19న ప్రారంభమైన ప్రజాపాలన కళా యాత్ర కార్యక్రమం డిసెంబర్ 7 వరకు జరుగుతుంది. జిల్లాలో ఇప్పటి వరకు ఎలిగేడు ,రామగిరి, జూలపల్లి ,సుల్తానాబాద్ కాల్వ శ్రీరాంపూర్, ఓదెల, పెద్దపల్లి, మంథని ముత్తారం, కమాన్ పూర్, మంథని, పాలకుర్తి, అంతర్గం , ధర్మారం మండలాల్లో, పెద్దపల్లి మున్సిపాలిటీ, మంథని మున్సిపాలిటీ రామగుండం కార్పొరేషన్ , సుల్తానాబాద్ మున్సిపాలిటీ ప్రజా పాలన కళా యాత్ర పూర్తి చేసుకుంది.జిల్లాలో ఇప్పటి వరకు ప్రజాపాలన కళా యాత్ర తెలంగాణ సాంస్కృతిక సారధి రెండు బృందాల ద్వారా 108 ప్రాంతాలలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ప్రజలకు ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ప్రజా ప్రభుత్వం లక్ష్యాలు, రైతు బాగు కోసం తీసుకుంటున్న చర్యలు, మహిళలను కోటీశ్వరుల్ని చేసే దిశగా అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి వంటి కార్యక్రమాల గురించి అవగాహన కల్పిస్తున్నారు.

# పంటల సాగు పరిశీలనకు తమిళనాడు వెళ్లిన కమిటీ బృందం

**ప్రజాపక్షం/మోర్తాడ్/కమ్మర్‌పల్లి:**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక బృందం తమిళనాడు వెళ్లి అక్కడి రైతులు సాగు చేస్తున్న పసుపు, వివిధ రకాల పంటల వివరాలు తదితర విషయాలు ప్రయోగాత్మకంగా సమాచారాన్ని సేకరించుట కొరకై స్టడీ టూర్‌గా వెళ్లి తమిళనాడు వెళ్లి తమిళనాడులో మార్కెట్‌గా పేరుగాంచిన సేలం, ఏరోడ్, మార్కెట్ కమిటీలను సందర్శించినట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నరసయ్య బూత్ పురం మైపాలు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్కడ జరిగే మార్కెట్ కలాపాలు మార్కెట్లను రైతులు వినియోగించుకునే తీరును అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అక్కడ రైతులు వారి వ్యవసాయ ఉత్పత్తులను మద్దతు ధరకు బిడ్డింగ్, చేసుకునే విధానం గోదాములలో సరుకులు నిల్వ చేసుకునే పద్దతులను అక్కడి మార్కెట్ కమిటీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నరసయ్య, వైస్ ఛైర్మన్ సుంకెట బుచ్చన్న పాలకవర్గ సభ్యులు బూతుపురం మహిపాల్, రొక్కం సంపత్, బాణావత్ రాములు, కిష్టి చిన్న బాబన్న, జైడీ శ్రీనివాస్, కోరిపల్లి లింగారెడ్డి లక్క రంజిత్, తమిళనాడు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం




**ప్రజాపక్షం/ముత్తారం :** ప్రపంచ దివ్యంగుల దినోత్సవాన్ని ఎంఈఓ కార్యాలయంలో ఘనంగా ఈ సందర్భంగా ఎంఈఓ ఓదెలు మాట్లాడుతూ ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ముత్తారం మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో శుక్రవారం 20 వ. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లోని దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఆటల పోటీల్లో పాల్గొని గెలుపొందిన దివ్యాంగ విద్యార్థులతోపాటు పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్క దివ్యాంగ విద్యార్థులందరికీ బహుమతులు ప్రధానం చేయడం జరిగిందని ఎంఈఓ ఓదెలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఎం ఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు.

# రహదారి పనులను అడ్డుకున్న గ్రామస్తులు

**ప్రజాపక్షం/ఎడపల్లి:**గ్రామానికి ప్రధాన రహదారిపై ఉన్న వంతెనను ఆర్అండ్‌బీ అధికారులు, కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా నిర్మాణం చేపడుతున్నారని, గతంలో వెడల్పుగా ఉన్న రోడ్డును ప్రస్తుతం ఇరుకుగా నిర్మాణం చేపడుతున్నారని ఆరోపిస్తూ గ్రామస్తులు పనులను నిలిపి వేయాలని కోరారు. ఈ మేరకు శుక్రవారం ఎడపల్లి మండలంలోని ఏఆర్పీ క్యాంప్ గ్రామంలో గ్రామ ప్రధాన రహదారిపై గతంలో ఉన్న వంతెన శిథిలావస్థకు చేరుకోవడంతో గ్రామస్తులు మరమ్మతులు చేపట్టాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. దీంతో నూతన బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు కాగా శుక్రవారం పనులు ప్రారంభించారు. అయితే ఈ పనులు సక్రమంగా లేవని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ పనులు నిలిపి వేశారు. దీంతో ఆర్ అండ్‌బీ డీఈ రామ్మోహన్ అక్కడికి చేరుకొని పనులు పరిశీలించారు. గతంలో వెడల్పుగా ఉన్న వంతెనను ఇరుకుగా నిర్మిస్తున్నారని, గతంలో ఉన్న పైపులు అమ్ముకున్నారని గ్రామస్తులు డీఈ కి విన్నవించారు. దీంతో స్పందించిన డీఈ నిబంధనల మేరకు పనులు జరుగుతున్నాయని, గ్రామస్తుల అభ్యర్థనను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీనిచ్చారు.

# అంబేద్కర్ ఆశయాలకనుగుణంగా మోదీ ప్రభుత్వం

బిజెపి మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:**డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని బిజెపి ఇల్లందకుంట మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి ఆద్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాలులర్పించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ విలువలతో కూడిన సంస్కణలతో నూతన భారతాన్ని ఆవిష్కరించేందుకు ప్రజాస్వామిక నైతికతతో రాజ్యాంగాన్ని నిర్మించిన గొప్ప సంస్కరణవాది అంబేద్కర్ అని తెలిపారు. నాయకులు శీలం శ్రీనివాస్, కొత్త శ్రీనివాస్, ఆరెల్లి శ్రీనివాస్, గుత్తికొండ రాంబాబు, కందాల రాజేందర్, చదువు సాయిరెడ్డి, గురుకుంట్ల సంజీవ్, స్వామిదాసు రవితో పాటు తదితరులున్నారు.

# నేడు కామారెడ్డి జిల్లాలో మంత్రి జూపల్లి పర్యటన

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారం కామారెడ్డి జిల్లాలోని జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావ్‌లతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఇందులో భాగంగా శనివారం ఉదయం 8.30 గం.లకు మద్నూర్ మండలకేంద్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన, మద్నూర్ ఏఎంసి ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొంటారు. ఉదయం 11 గం.లకు కౌలాస్ కోటను సందర్శిస్తారు. 12.15 గం.లకు నిజాంసాగర్ ప్రాజెక్టు సందర్శన, 1.15 గం.లకు లింగంపేట్ నాగన్నబావి సందర్శన, 3.20 గం.లకు నాగిరెడ్డిపేట తాండూర్ గ్రామంలోని త్రిలింగేశ్వర స్వామివారిని వారు దర్శించుకోనున్నారు. సాయంత్రం 4 గం.లకు పోచారం ప్రాజెక్టును తిలకించనున్నట్లు పార్టీ శ్రేణులు తెలిపాయి.

# యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బొంకూరి అవినాష్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగాపెద్దపల్లి పట్టణానికి చెందిన బొంకూరి అవినాష్ భారీ మెజార్టీతో ఎన్నికయ్యారు. ఆన్‌లైన్ పద్ధతిలో ఇటీవల నిర్వహించిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో జిల్లా అధ్యక్ష పదవికి బొంకూరి అవినాష్ పోటీ చేయగా, 7011 ఓట్ల భారీ మెజారిటీతో అధ్యక్షునిగా గెలుపొందారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామణారావు కి జిల్లా పార్టీ అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్‌కి, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ కి, మినిమం వెజ్ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్ కి , ఎంపీ వంశీకృష్ణ కి , దుద్దిల్ల శీను బాబులకు అవినాష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అవినాష్ ఎన్నిక పట్ల పెద్దపల్లి జిల్లాలోని కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# అయ్యప్ప భక్తులకు అన్నదానం

**ప్రజాపక్షం/రామగిరి :** పెద్దపల్లి జిల్లా సీనియర్ పాత్రికేయుడు ప్రస్తుత జబ్బర్ ఖాన్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని అయ్యప్ప స్వాములకు నిర్వహించారు. కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామంలో గల ఆంజనేయ స్వామి ఆలయంలో పలువురు అయ్యప్ప స్వామి మాల ధారణ స్వాములకు మధ్యాహ్నం భిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి, ఎంపీడీవో జీ లలిత ఎంపీ ఓ భాస్కర్ అయ్యప్ప భక్తులు రమణారెడ్డి సుధాకర్ రావు క్రాంతి బాబు, బాణాల, పాశం ఓదెలు యాదవ్, మణికంఠ, తోపాటు దండే సదయ్య సతీష్ హరీష్లు పాల్గొన్నారు.

# డబ్బా గ్రామంలో దొంగలు హల్‌చల్

**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని డబ్బా గ్రామంలో దొంగలు హల్‌చల్ సృష్టించారు. ఎస్సై అనిల్ కుమార్ తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన సుధవేని సుమలత గురువారం సాయంత్రం ఇంటికి తాళం వేసి మెట్‌పల్లిలోని కిరాయికి ఉన్న ఇంటికి వెళ్లడంతో దొంగలు ఇదే అదనుగా భావించి శుక్రవారం తెల్లవారుజామున ఇంట్లోకి చొరబడి ఇల్లంతా అదే విధంగా ఇదే గ్రామంలో రాసూరి గంగాధర్ ఇంటిలోకి చొరబడి బీరువాలో ఉన్న 5000రూ.లు నగదు, మరో వ్యక్తి జరుపుల కిష్టయ్య ఇంటిలో ఏమి లభించకపోవడంతో దొంగలు అక్కడి నుండి పరారయినట్లు ఎస్సై అనిల్ కుమార్ పేర్కొన్నారు. బాధితుల పిర్యాదు మేరకు సంఘటన స్థలానికి జాగిలాన్ని తెప్పించి క్లూస్ టీం ద్వారా దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

# అనారోగ్యంతో మహిళ ఆత్మహత్య

**ప్రజాపక్షం/గంగాధర:**మండలంలోని గట్టుభూత్కూర్ గ్రామానికి చెందిన గుండా లక్ష్మి (61) అనే మహిళ అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై నరేందర్ రెడ్డి తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా నరాలకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ కరీంనగర్‌లోని పలు ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ మందులు వాడినప్పటికీ వ్యాధి నయం కాకపోవడంతో గ్రామశివారులోని గ్రామ పంచాయతీ నల్లాల బావిలో దూకి ఆత్మహత్యను పాల్పడినట్లు మృతురాలి కుమారుడు శ్రీనివాస్ తెలిపారు. శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపారు.

## రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి

ప్రజాపక్షం/నేరడిగొండ:నేరడిగొండ మండలంలోని వడూర్ గ్రామానికి చెందిన అధుముల సత్యనారాయణ,అనే రైతు గత వారం రోజుల క్రితం తన పంట చేనులో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న కుటుంబాన్ని రైతు ఆత్మహత్యల నివారణ కమిటీ( రైతు స్వరాజ్య వేదిక) జిల్లా అధ్యక్షుడు సంగేపు బొర్రన్న,శుక్రవారం పరామర్శించి ఆత్మహత్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సొంత వ్యవసాయ భూమి మూడు ఎకరాలు కౌలుకు రెండు ఎకరాలు సాగు చేసి అతివృష్టి అనావృష్టి వల్ల పెట్టిన పెట్టుబడి గిట్టుబాటు అవ్వక చేసిన అప్పులను ఎలా తీర్చాలో దిగాలుతో తన పంట చేనులో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.రాష్ట్ర ప్రభుత్వం రైతు భీమాతో పాటు ప్రభుత్వం ప్రకటించిన 194 జీవో ప్రకారం ఆరు లక్షల ఎక్స్గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.కుటుంబ యజమానురాలికి పెన్షన్ ఉపాధి అవకాశాలు కల్పించి ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కుటుంబ సభ్యులు,రైతులు రాములు, గంగన్న,పోశెట్టి తదితరులు ఉన్నారు.

## పెళ్లిపందిరిలో దేవుళ్ల పక్కన అమ్మ ఫోటో

జన్మనిచ్చిన తల్లిని మర్చిపోలేని పెళ్లి కుమారుడు



ప్రజాపక్షం/చొప్పదండి:చొప్పదండి పట్టణంలో శుక్రవారం అంగరంగ వైభవంగా వివాహ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఓ కళ్యాణ మండపంలోని వివాహ వేడుకలో దేవతామూర్తుల పక్కన మరణించిన ఓ అమ్మ ఫోటో అందరినీ ఆకర్షించింది. వరుడికి తల్లి అంటే అమితమైన ప్రేమ భక్తిని చాటిచెప్పింది. వారింట్లోనే దేవుని గదిలో అమ్మ చిత్రపటాన్ని ప్రతి రోజు నమస్కరించేంత గొప్ప భక్తి అతనిది. అనారోగ్యంతో తల్లి మరణించిన విషయాన్ని దిగమింగుకుని తల్లి చిత్రపటానికి ఇంట్లోని పూజ గదిలో నిత్యం పూజలు చేస్తున్నాడు. చొప్పదండి పట్టణానికి చెందిన సింహాచలం శశికళ జగన్మోహన్‌స్వామి చిన్న కూతురు సుప్రియ అలియాస్ విష్ణుప్రియకు హైదరాబాద్‌కు చెందిన తౌటం వెంకటేశ్వర్లు జయలక్ష్మి దంపతుల ఏకైక పుత్రుడు నవీన్‌కుమార్‌తో వివాహం నిశ్చయమైంది. చొప్పదండి పట్టణంలోని జీఆర్ఆర్ ఫంక్షన్‌హాలులో వివాహ వేడుకలు నిర్వహించారు. తల్లిని మరిచిపోలేని ఆ పెళ్లికుమారుడు హైదరాబాద్ నుంచి వచ్చేటప్పుడు అమ్మ ఫోటోను వెంట తెచ్చుకున్నారు. ఆకర్షణీయంగా సాంప్రదాయంగా అలంకరించిన పెళ్లి పందిరిలో దేవుళ్ల పక్కన అమ్మఫోటో ఉంచి ఆశీర్వచనాలు పొందినట్లు సంతోషాన్ని వెలిబుచ్చాడు. ఆ వేడుక చూసిన వారంతా కొడుకు అంటే అలా ఉండాలంటూ కొనియాడారు.

## రామాలయమే తమ గ్రామానికి ఐక్యత ..

ప్రజాపక్షం/ముధోల్ :మండలంలోని అష్టా గ్రామంలో నిర్మించిన రామాలయ నిర్మాణమే తమ గ్రామ ఐక్యతకు నిదర్శనమని ఎన్.ఆర్.ఐ ఆర్మూర్ సంతోష్ రెడ్డి,రావుల శ్రీనివాస్ అన్నారు.సీతా,రామ,లక్ష్మణ,ఆంజనేయుల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి సమస్త గ్రామ ప్రజలు,గ్రామాభివృద్ధి కమిటీ వారు సమన్వయంతో గత మూడు రోజులుగా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతోంది.ప్రతిష్ఠాపన కార్యక్రమం వైభవంగా జరిగేలా ఎన్.ఆర్.ఐ ఆర్మూర్ సంతోష్ రెడ్డి,తన స్వంత డబ్బుతో అన్ని విధాల ఏర్పాట్లు చేశారని గ్రామాభివృద్ధి కమిటీ వారు తెలిపారు.ఇంతటి పెద్ద శుభ కార్యం చేపట్టిన సంతోష్ రెడ్డిని గ్రామస్తులు,పూజారులు అభినందించారు.గ్రామ ప్రజలందరూ ఐక్యంగా నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు.గ్రామాభివృద్ధి కొరకు పాటుపడుతున్న రావుల శ్రీనివాస్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా గుస్సాడి నృత్య బృందానికి 45 వేల రూపాయలు,ఆలయ అభివృద్ధి కొరకు 25వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు.గ్రామభివృద్ధి కమిటీ వారు సైతం 10 లక్షల రూపాయలతో ఆలయ అభివృద్ధి చేపడతామని స్పష్టం చేశారు.రామాలయం గ్రామ నడిబొడ్డున నిర్మించడం గ్రామస్తులకు శుభ సూచకమని పూజారులు అన్నారు.కుల మతాలకు తావులేకుండా గ్రామంలోని ప్రతి పౌరుడు,ప్రతి మహిళా ఈ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషదగ్గ విషయమని వీరిని ఇతర గ్రామస్తులు సైతం ఆదర్శంగా తీసుకోవాలని పండితులు కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్ రమేష్,మాజీ సర్పంచ్ అశోక్,రావుల పోశెట్టి,సునీత పోశెట్టి,జానపద గాయకుడు అష్ట దిగంబర్,మాజీ ఎంపీటీసీ ముత్యం,వీడీసీ సభ్యులు లక్ష్మారెడ్డి,మోహన్ రెడ్డి,మురళి,అనిల్ విజయ్ పాల్గొన్నారు.

## అహల్యాబాయి సేవలు మరువలేనివి

ప్రజాపక్షం/తలమడుగు :డా.బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా రాజ్యాంగ విశేషతలు అను పుస్తకము,లోకమాత అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి ఉత్సవాల సందర్భంగ ఆమె జీవిత చరిత్ర పుస్తకాన్ని సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో ఆవిష్కరణ నేడు బిసి సంఘ భవన్ లో జరిగింది.ముఖ్య అతిథి గా విచ్చేసిన అఖిల భారత్ సమరసతాకళా విభాగం కన్వీనర్ అప్పాల ప్రసాద్ జీ మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేద్కర్ డ్రాఫ్టింగ్ కమిటి చైర్మన్ గా అంబేద్కర్ నాయకత్వంలో బి.నర్సింగ్ రావ్ రాజ్యాంగ చిత్ర ప్రతిని తయారు చేసినందుకు బివఎన్‌రావ్ కి కృతజ్ఞతలు తెలిపారు.అన్ని వర్గాలకు న్యాయం చేకూర్చాలని అలాగే రాజ్యాంగ పీఠక లో పేర్కొన్న విధంగా అందరూ సోదర భావంతో ఉండాలని కోరుకున్న సమతా మూర్తి అంబేద్కర్ అని ప్రసాద్ జీ అన్నారు.1725 లో జన్మించిన లోక మాత అహల్యాబాయ్ హోల్కర్ 300 జయంతి ఉత్సవాల సందర్భంగా ఆమె ఆ రోజుల్లో మహిళా సాధికారత కోసం కృషి చేసిందని,వితంతు మహిళలకు స్వయం ఉపాధి కల్పించిందని,మహిళలతో సైన్యం నిర్మాణం చేసిందని గిరిజనులకు రైతులకు,చేనేత కార్మికులకు చేయూత నిచ్చిన మహాత్మురాలు అహల్యాబాయి అని ఆయన పేర్కొన్నారు.బీసీ సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు చిక్కాల దత్తు,కులాల శ్రీనివాస్,అధికార ప్రతినిధి కాసర్ల శ్రీనివాస్,సమరసత వేదిక జిల్లా కార్యదర్శి రావుత్ రవీందర్,జిల్లా సభ్యులు సామ రమేష్ రెడ్డి,పాల్గొన్నారు.

## పారదర్శకంగా క్వార్టర్ల కేటాయింపు



ప్రజాపక్షం/మందమర్రి :మందమర్రి ఏరియా లోని సిఇఆర్ క్లబ్‌లో సింగరేణి ఎన్‌సిడబ్ల్యుఎ ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపుకు శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్‌లో మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియాలకు 99 క్వార్టర్లు ఖాళీ ఉండగా 130 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు సింగరేణి అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించి సీనియార్టీ ప్రకారం 29 మంది ఎంసిడబ్ల్యూఏ ఉద్యోగులకు పారదర్శకంగా క్వార్టర్స్ కేటాయించడం జరిగిందని పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటు జీఎం విజయ్ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డిజిఎం ఐడి రాజన్న, డివైపిఎం మైత్రేయ బంధు, ఒఎస్ రాజ లింగు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మందుబాబులకు ట్రాఫిక్ విధులు నిర్వహించాలని శిక్ష

ప్రజాపక్షం/మంచిర్యాల క్రైం : ఇటీవల మంచిర్యాల పట్టణంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన పది మందికి ట్రాఫిక్ విధులు నిర్వహించాలని మరో ఎనిమిది మందికి వారం రోజుల జైలు శిక్ష విధిస్తు మంచిర్యాల రెండవ అదనపు కోర్టు న్యాయమూర్తి కె.నిరోషా శుక్రవారం తీర్పునిచ్చారు. ఇటీవల మంచిర్యాల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో పట్టణంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహణలో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని పట్టుకున్నారు. వీరిని శుక్రవారం మంచిర్యాల కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి ట్రాఫిక్ విధులు నిర్వహించాలని తీర్పు ఇవ్వడం విశేషం. ఇదే విధంగా ఇటీవల మందుబాబులకు మాతా శిశు ఆసుపత్రిలో పరిశుభ్రం చేసే శిక్ష వేసిన సంగతి తెలిసిందే. ఇలా మందుబాబులు ట్రాఫిక్ నియమాలు పాటిస్తు మద్యం సేవించి నడువకూడదని ఇలాంటి శిక్షలు విధించడం వల్ల మందుబాబుల ప్రవర్తనలో మార్పు వస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరుబాట

ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నీరటి రామ్ ప్రసాద్ పటేల్

ప్రజాపక్షం/ మంచిర్యాల :తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నీరటి రామ్ ప్రసాద్ పటేల్ విద్యార్థి పోరుబాట కార్యక్రమానికి పిలుపునిచ్చారు. అందులో భాగంగా శుక్రవారం రోజున విద్యార్థులతో కలిసి మంచిర్యాల కలెక్టరేట్‌ని ముట్టడించారు. ఈ సంధర్భంగా రామ్ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన మారిన విద్యార్థుల బతుకులు మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్న సంధర్భంగా ప్రజాపాలన విజయోత్సవ సభలు నిర్వహిస్తున్నారు తప్ప విద్యార్థులకి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మాత్రం పూర్తిగా విస్మరించారని అన్నారు. ఎన్నికల్లో తమ పార్టీ మేనిఫెస్టోను భగవత్ గీత, ఖురాన్, బైబిల్ తో పోల్చిన ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చాక అది ఒక్క బోగస్ మేనిఫెస్టో అని నిరూపించారని ఎద్దేవా చేశారు. వెంటనే ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్




ప్రభుత్వ విద్యార్థులకు పెండింగులో ఉన్న పూర్తి ఫీజు బకాయిలను ఈ అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి పూర్తి స్థాయిలో ఫీజు బకాయిలు విడుదలకు హామీ ఇవ్వాలని లేని పక్షంలో ఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆమరణ నిరాహారదీక్ష చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆశిష్, ఆమోఘ్, రంజిత్, వాసు, సాయి క్రిష్ణ తో పాటు జిల్లాలోని వివిధ కాలేజీలకు చెందిన దాదాపుగా 500మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు మానేరు విద్యార్థులు

ప్రజాపక్షం/కరీంనగర్:నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్‌లో శనివారం నుంచి మూడు రోజుల పాటు జరగనున్న 68వ రాష్ట్ర స్థాయి పాఠశాలల అండర్ 17 బాలబాలికల సాఫ్ట్ బాల్ చాంపియన్ షిప్ పోటీలకు కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు పిఈటి సిలివేరి మహేందర్ తెలిపారు. ఇటీవల జరిగిన ఉమ్మడి జిల్లా ఎంపిక పోటీల్లో రాణించిన మల్లేష్, మన్వితలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ సంధర్భంగా శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని సూచించారు. విద్యార్థులను మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతరెడ్డి, ప్రిన్సిపాల్ సరితారెడ్డి, మహేందర్, జహదా, శిరీషలతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికి తీయడానికే వైజ్ఞానిక ప్రదర్శన

ప్రజాపక్షం/జమ్మికుంట:విద్యార్థుల్లో సృజనాత్మకమైన ఆలోచనలు, నైపుణ్యాలను వెలికి తీయడానికి వైజ్ఞానిక ప్రదర్శన చాలా దోహదపడుతుందని సెయింట జోసెఫ్ స్కూల్ కరెస్పాండెంట్ సునీల్ కుమార్ అన్నారు. జమ్మికుంటలోని శుక్రవారం సెయింట్ జోసెఫ్ స్కూల్‌లో జరిగిన వైజ్ఞానిక ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ ప్రదర్శన తిలకించి పిల్లల ప్రదర్శనను కొనియాడారు. తెలుగుభాషపై పదజాలం, నెలలు, వారాలు, తెలుగు భాష యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులు చక్కగా ప్రదర్శించారు. అంతేకాకుండా గణితం , సైన్స్ విభాగాలలో ట్రయాంగిల్స్ అండ్ ప్రాపర్టీస్, వర్కింగ్ స్ట్రిప్స్ ఆఫ్ ది ఇంటీరియర్స్ యాంగిల్స్ ఆఫ్ పాలిగాన్, నెంబర్ సిస్టం ఆడిషన్స్ న్యూ మెథడ్స్ ఆఫ్ నేపియర్ స్ట్రిప్స్ మొదలైనవి, హ్యూమన్ బాడీ బ్లడ్ సర్కులేషన్ అండ్ గ్లోబలైజేషన్, పొల్యూషన్ అండ్ ప్లాంట్స్, ఇంపార్టెన్స్ ఆఫ్ ప్లాంట్స్, వాటర్ ప్యూరిఫికేషన్ తదితర మోడల్స్‌ను ప్రదర్శించి వివరించారు.

## నేడు డబుల్ బెడ్‌రూమ్ ప్లాట్లు కేటాయింపు

డ్రా పద్ధతిన ఎంపిక; పత్రాల అందజేత

ప్రజాపక్షం/గోదావరిఖని:పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలోని ఎన్టీపీసీ జంగాలపల్లిలో నిర్మాణమై సిద్ధంగా ఉన్న 634 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు సంబంధించి శనివారం మధ్యాహ్నం 130 గంటలకు డ్రా పద్ధతి ద్వారా లబ్దిదారులకు ప్లాట్ నెంబర్లు కేటాయించనున్నట్లు రామగుండం తహసీల్దార్ జి.కుమారస్వామి తెలిపారు. ఎన్‌టిపిసి మల్యాపూర్ రోడ్‌లోని లక్ష్మీ నరసింహా గార్డెన్స్‌లో జరిగే ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ పాల్గొంటారని, ఆయన చేతుల మీదుగా ప్లాటు కేటాయింపు పత్రాలను లబ్దిదారులకు అందజేయనున్నట్లు తెలిపారు.

## ఎస్ఐ వివాహ వేడుకల్లో పాల్గొన్న నాయకులు



ప్రజాపక్షం/ముత్తారం : ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో ముత్తారం మండలంలో గతంలో ఎస్సైగా విధులు నిర్వహించిన నరసింహారావు వివాహ వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా జరగగా ఈ వేడుకల్లో వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి, మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి, మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ రవీందర్ రావు, మాజీ సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్, మాజీ సర్పంచులు మహేందర్ యాదవ్, సంపత్ రావు, డాక్టర్ స్వామి, తోపాటు వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.










# ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి

**ప్రజాపక్షం/ మంచిర్యాల** ః జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం టివియువి రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 తోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైందనే విషయాన్ని ఎవరు మర్చిపోకూడదు అని, కుల, మత, బేధాలు లేకుండా సమానత్వంతో కూడిన సమాజం కోసం అహర్నిశలు కృషిచేసిన గొప్ప మనిషి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుదర్శన్, పవన్, వేణు పాల్గొన్నారు.

**కాసిపేటలో..** కాసిపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నస్పూరి నర్సింగ్ కోమటిచేను బైపాస్ రోడ్ లో ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు మరువలేవని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ రత్నం ప్రదీప్, సమయ్య, లక్ష్మణ్, లక్ష్మణ్, సత్తయ్య, రాజు, క్రాంతి, స్వామి, రమేష్, పృద్వి పాల్గొన్నారు.

**నస్పూర్‌లో..** శ్రీరాంపూర్ ఏరియా జిఎం కార్యాలయంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాఏరియాజిఎంసత్యనారాయణఅంబేద్కర్‌విగ్రహానికిపూల మాలలువేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తన జీవితాంతం ఈ దేశంలో కుల నిర్మూలన కోసం కృషిచేసిన మహానుభావుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు .

**మంచిర్యాలలో..** చెన్నూరు మాదిగ దళిత్ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సుమన్, తిరుపతి, ఏల్పుల కిరణ్, రామ్ వేణు, సురేందర్, స్వామి, రమేష్, వెంకటేశ్, జోష్ పాల్గొన్నారు.

**బెల్లంపల్లిలో..** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ సహచర అధ్యాపకులు, సీనియర్ అసిస్టెంట్‌లతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, సీనియర్ అసిస్టెంట్, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

**కన్నాల బస్తీలో..** పట్టణంలోని కన్నాల బస్తీలో బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏబూసి ఆగయ్య అందజేయగా గజ్జల రామ్‌నాథ్ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్టాపన చేశారు. ముఖ్య అతిథులుగా హాజరైన చైర్ పర్సన్ జక్కుల స్వేత, ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ సభ్యులు ప్రవీణ్ విగ్రహ ఆవిష్కరణ చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఏరియా ఆసుపత్రి డిప్యూటి చీఫ్ మెడికల్ ఆఫీసర్ మధు కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ రాధాకృష్ణ, దళిత సంఘాల ఐక్యవేదిక బెల్లంపల్లి అధ్యక్షులు రాజేష్ పాల్గొన్నారు.

**నెన్నెలలో..** మండల కేంద్రంలోని ఆటో స్టాండ్ వద్ద అంబేద్కర్ వర్ధంతిని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులుకార్యకర్తలుపాల్గొన్నారు.

**ఆర్మూర్ :** రాజ్యాంగకర్త డాక్టర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండలంలోని చేపూర్, హరిపూర్ గ్రామాలలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు నియోజకవర్గ బాధ్యుడు పొద్దుటూరు వినయ్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరకంటి చిన్నారెడ్డి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు జోరిగె ధర్మయ్య, క్రిస్టియన్ మైనార్టీ మండల అధ్యక్షుడు కె. వినోద్ కుమార్, కార్యదర్శి ఆది సంతోష్, కోశాధికారి కొంపల్లి భూమేష్, కొంపల్లి సుధాకర్, బోజేందర్, అంకమల్ల శంకర్ లున్నా రు.

**జగిత్యాల రూరల్ :** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జగిత్యాల్ పట్టణంలో స్థానిక తాసిల్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిచిన రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా.బోగ శ్రావణి. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, మాజీ పట్టణ అధ్యక్షులు వీరబత్తిని అనిల్ కుమార్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, పవన్ సింగ్, గదాసు రాజేందర్, వినీత్ గౌడ్, తరాల మహేష్, మంచే రాజేష్, దూలూరి వంశీ,రవితేజ, మామిడాల రాజగోపాల్, కుర్మా రమేష్, కవిత,విష్ణు,శ్రీనివాస్ పాల్గొన్నారు.

**బాన్సువాడ :** దేశంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల ప్రజాస్వామ్య బద్దంగా ప్రతి ఒక్కరికి ప్రాథమిక హక్కులతో పాటు అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ జంగం గంగాధర్, నాయకులు కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు లింగమేశ్వర్, అమీర్ చావుస్, నార్ల ఉదయ్‌పాల్గొన్నారు.

**కరీంనగర్:** భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో టిడిపి ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు బొలుమల్ల సదానందం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టిడిపి రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి దామెర సత్యం మాట్లాడుతూ భారత పౌరుడు రాజ్యాంగాన్ని అనుసరించి రాజ్యాంగ మౌలిక సూత్రాలను తప్పకుండా పాటించిన నాడే నిజమైన నివాళులన్నారు.

**చిగురుమామిడి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండలో బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి పురస్కరించుకుని ఆయన విగ్రహానికి అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బోయిని అశోక్ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో రజక సంఘం ప్రెసిడెంట్ గుడ్డలు లక్ష్మినారాయణ, మాజీ సర్పంచ్ మామిడి అంజయ్య, వల్లభాయ్ పటేల్, చర్చల రవి, మైలారపు లచ్చయ్య, కొంకటి మొగిలి, కల్వల శివాజీ, గందె చిరంజీవి, కలువల మొగిలి, అంజయ్య, ప్రభాకర్, రామస్వామి, బోయిని రాజు, మల్లారెడ్డి, నారాయణ పటేల్ తదితరులున్నారు.

**కాగజ్‌నగర్ రూరల్ :** కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ, కోయవాగు గ్రామాలతో పాటు ఆయా గ్రామాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి డాక్టర్ బాబాసాహెబ్ భీమ్‌రావు అంబేద్కర్ ఆయన సాధనకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు, అంబేద్కర్ అభిమానులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

**జమ్మికుంట:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సంధర్బంగా జమ్మికుంట పట్టణంలో మోత్కుల గూడెం చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జమ్మికుంట కాంగ్రెస్ బ్లాక్ బి అధ్యక్షుడు మొలుగూరి సదయ్య ఆద్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పురపాలక సంఘం చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్‌రావు, పురపాలక సంఘం కమిషనర్, జమ్మికుంట ఎస్‌ఐ రవి, కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి, జిల్లాయువజన కార్యదర్శి మొహమ్మద్ సజ్జు, దొంగల భాస్కర్, పొన్నగంటి రవీందర్, గుల్లి జపాన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాచపల్లి రమేష్, యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు సజ్జత్ మొహమ్మద్, దళిత సంఘాల నాయకులు పాండు తదితరులున్నారు.

**పెద్దపల్లి ప్రతినిధి :** భారత దేశానికి డా.బి.ఆర్. అంబేద్కర్ అద్భుతమైన సేవలు అందించారని ఎస్‌సి,ఎస్‌టి కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మి నారాయణ తెలిపారు.శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పెద్దపల్లి బస్టాండ్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహానిక్టి ఎస్‌సి,ఎస్‌టి కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మి నారాయణ పూల మాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రామిల్ల బాపు దళిత లిబరేషన్ ఫ్రంట్ జిల్లా కన్వీనర్, సీనియర్ అసిస్టెంట్ బి వెంకటేశం జూనియర్ అసిస్టెంట్ జే. రాజశేఖర్ వసతి గృహ సంక్షేమ అధికారులు కే శ్రీనివాస్ ఎస్ సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/గోదావరిఖని:** గోదావరిఖని సింగరేణి ఆర్‌జి1 ఏరియాలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల వేల్ఫేర్ అసొసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. సింగరేణి ఆర్‌జి1 డీజీఎం(పర్సనల్) డి.కిరణ్‌బాబు, డీజీఎం(ఫారెస్టు) బానోత్‌కర్ణలు ముఖ్య అతిథులుగా పాల్గొని కొత్త మార్కెట్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు జనగామ నర్సయ్య, గంగారపు లింగమూర్తి, ఈర్ల రాజేష్, యాట ఓదేలు, గడ్డం శంకర్, రమేష్, రాజేందర్, రాజేష్‌లు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మహనీయుల ఆశయ సాధన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరు కైలాసం అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అలవాల ప్రశాంత్, వర్మాపుర ఆనంద్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అంబేద్కర్ చిత్రపటానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహజన్, అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటం, రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఆయన భారత మొట్ట మొదటి కేంద్ర లా అండ్ జస్టిస్ శాఖ మంత్రిగా సేవలు చేశారని గుర్తు చేశారు. ఇక్కడ సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు ఉపేందర్ రెడ్డి, రాజేశ్వర్, డిఎస్ సిడివో విజయలక్ష్మి, ఎస్సీ కార్పోరేషన్ ఈడి స్వప్న, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.








